VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 35

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

బుధవారం 11 జూన్ 2025

## జననేత జగనన్నకు స్వాగతం



### రైతన్నలకు అండగా

# జగనన్న

## పోరుబాట



**నేడు (11-06-2025)**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత,
రైతు బాంధవుడు

**శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు**

ప్రకాశం జిల్లా, **పొదిలి** పర్యటన...

పొగాకు రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు
పొదిలి పొగాకు బోర్డును సందర్శించి రైతులతో ముఖాముఖి...

ఉదయం 10.00 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి
బయలుదేరి పొదిలి చేరుకుంటారు, అక్కడ పొగాకు బోర్డును
సందర్శించి పొగాకు రైతులతో ముఖాముఖి మాట్లాడతారు.



## అన్నా రాంబాబు

గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,
మార్కాపురం నియోజకవర్గ వై.ఎస్.ఆర్.సి.పి ఇంచార్జ్.

## ముఖ్యమంత్రి తో కేంద్రమంత్రి భేటీ





ఉండవల్లి,కలంకౌంటర్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో కేంద్ర గనుల శాఖామంత్రి కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

● యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులో వేగంగా విచారణ పూర్తి చేయాలని ఆదేశం ● పక్కాగా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో కఠిన శిక్షలు పడేలా చూడాలన్న సీఎం ● పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నా...గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలన్న ముఖ్యమంత్రి ● రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సిఎంకు వివరించిన డీజీపీ, ఉన్నతాధికారులు ● ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో తీసుకురావాలన్న సిఎం చంద్రబాబు

**అమరావతి,కలంకౌంటర్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆడబిడ్డలపై జరిగిన రెండు ఘటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేశారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై సీఎం సమీక్షించారు. రెండు ఘటనలపై డీజీపీ సహా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి దర్యాప్తు అంశాలను వివరించారు. అనంతపురం ఘటనలో తన్మయి అనే యువతి తెలిసిన వ్యక్తి చేతిలో హత్యకు గురికాగా....ఏడుగురాళ్లపల్లిలో బాలికపై కొద్దిమంది చాలా కాలంగా అత్యాచారానికి పాల్పడడం దారుణమని అన్నారు. ఈ రెండు ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి...ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడాలని అన్నారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని సీఎం అన్నారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో...గంజాయి మత్తులోనో... వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్షతప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు ఘటనలే కాకుండా...మహిళలపై



అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని...దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. ముఖ్యంగా గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని....100 శాతం మార్పు కనిపించాలని సీఎం తెలిపారు. ఈ సమీక్షలో చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్డా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను కలిసిన ఏపీ ఎండీయూ యూనియన్





**తాడేపల్లి,కలంకౌంటర్:** ప్రజల వద్దకు ఇంటింటికీ నిత్యావసర సరుకులు అందించాలన్న గొప్ప ఉద్దేశంతో ఎండియూ ఆపరేటర్ల వ్యవస్థను ఏర్పాటుచేసి 9,260 మంది కుటుంబాలకు ఉపాధి కల్పించి తమను ఆదుకున్నది మీరేనంటూ వైయస్ జగన్‌కు ధన్యవాదాలు తెలిపిన ఆపరేటర్లు, కూటమి ప్రభుత్వం తమను అన్యాయం చేసిందని, ఎండీయూ ఆపరేటర్ల వ్యవస్థను తొలగించి తమ జీవనోపాధి లేకుండా చేసిందని ఆవేదన, తమతో పాటు దాదాపు 10,000 మంది హెల్పర్స్ కుటుంబాలు కూడా కూటమి ప్రభుత్వ నిర్వాకంతో రోడ్డున పడ్డాయని తమ గోడు వెల్లబోసుకున్న ఆపరేటర్లు. ఎండీయూ ఆపరేటర్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైయస్ జగన్ భరోసా. ఈ సందర్భంగా ఎండియూ ఆపరేటర్ల ప్రతినిధి మీడియాతో మాట్లాడారు. పి.శ్యామ్‌బాబు ప్రెసిడెంట్, ఎండియూ యూనియన్, కృష్ణా జిల్లా కూటమి ప్రభుత్వం ఎండీయూ ఆపరేటర్లను నిలువునా ముంచింది, వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి, ఎండీయూ ఆపరేటర్లు ఉన్న సమయంలో రైస్ పక్కదోవ పట్టాయన్నారు కానీ ఈ నెలలో రేషన్ షాప్ ల ద్వారా రైస్ పంపిణీ చేస్తున్నా రాష్ట్రంలో అనేక చోట్ల రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు, మరి ప్రభుత్వ పెద్దలు ఇప్పుడేం సమాధానం చెబుతారు, మాకు వెహికిల్ లోన్స్ క్లియర్ చేస్తామని అది కూడా కూటమి ప్రభుత్వం చేయలేదు, ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేశారు, ప్రజలు రేషన్ షాప్‌ల వద్ద క్యూలైన్స్‌లో నిలబడలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పైగా సర్వర్లు పనిచేయడం లేదని డీలర్లు మళ్ళీ మళ్ళీ తిప్పించుకుంటున్నారు. మేం జగన్ ను కలిసి మా సమస్యలు వివరించాం, తప్పకుండా మిమల్ని ఆదుకుంటామని జగన్ భరోసానిచ్చారు. మాకు సంతోషంగా ఉంది.

# రూ.18,69,70,000ల అభివృద్ధి పనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** నియోజకవర్గంలో రూ. 18 కోట్ల 69 లక్షల 70వేలతో చేసిన విస్తృత అభివృద్ధి పనులకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఈ నెల 11వ తేదీ బుధవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేస్తారు. అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధప్రసాద్ ఉదయం 9 గంటలకు అవనిగడ్డ మండలం పులిగడ్డలో జల వనరుల శాఖ ఆధ్వర్యంలో స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్స్, ఆపరేషన్ అండ్ మైంటెనెన్సు ఫండ్స్ రూ. 8.83 కోట్ల అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రారంభిస్తారు. ఈ నిధుల్లో రూ. 5,63,26,000లతో అవనిగడ్డలో దివి సౌత్ ఛానల్ రక్షణ గోడ నిర్మించి, కాలువ గట్లు బలోపేతం చేశారు. పులిగడ్డ ఆక్విడెక్ట్ సమగ్ర అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని సాగునీటి కాలువలకు 42 నూతన షట్టర్లు ఏర్పాటు చేశారు. గుండేరు మేజర్ డ్రైనేజీలో కిక్కిస, పూడిక తొలగింపు చేపట్టారు. లింగన్నకోడు మేజర్ డ్రైనేజీలో కిక్కిస తొలగింపు చేపట్టారు. రత్నకోడు మేజర్ డ్రైనేజీలో పూడిక తొలగింపు చేపట్టారు. రూ.మూడు కోట్ల ఇరవై లక్షలతో ఓ అండ్ ఎం కింద నియోజకవర్గంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల పరిధిలోని కేఈబీ కెనాల్ సహా, ప్రధాన, బ్రాంచ్ పంట కాలువలు, మేజర్, మీడియం, మైనర్ డ్రైనేజీల్లో తూటికాడ, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టారు. ఉదయం 10 గంటలకు మోపిదేవి మండలం కే.కొత్తపాలెంలో పల్లె పండుగ కార్యక్రమం కింద ఉపాధి పథకం నిధులు రూ.కోటీ 24 లక్షల పది వేలతో గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా 1,768 మీటర్ల మేర నిర్మించిన పదిహేను సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. ఉదయం 11 గంటలకు ఘంటసాల మండలం ఘంటసాలపాలెంలో ఆర్.అండ్.బీ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ మిషన్ 15వ ఆర్థిక సంఘం హెల్త్ గ్రాంట్ రూ. 50 లక్షలతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. మధ్యాహ్నం మూడు గంటలకు అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలులంకలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి పథకం నిధులు రూ. 64 లక్షలతో 1,070 మీటర్ల మేర నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయ్యేలా నూతనంగా నిర్మించిన పదిహేను సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు కోడూరు మండలం ఉల్లిపాలెంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో లింగన్నకోడు మేజర్ డ్రైనేజీపై పీ.ఎం.జీ.ఎస్.వై నిధులు రూ.రెండు కోట్ల 80 లక్షలతో నూతన వంతెన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఉల్లిపాలెం – సాలెంపాలెం మధ్య పీ.ఎం.జీ.ఎస్.వై–3 నిధులు రూ.మూడు కోట్ల 70 లక్షలతో నూతనంగా నిర్మించిన 4.1 కిలోమీటర్ల ప్రధాన రహదారిని ఎమ్మెల్యే ప్రారంభిస్తారు. సాయంత్రం 5 గంటలకు కోడూరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి హామీ పథకం నిధులు రూ. 98 లక్షల 70 వేలతో 1,563 మీటర్ల మేర నూతనంగా నిర్మించిన పది సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.

# మద్యం మత్తులో వాహనం నడిపితే చర్యలు తప్పవు

- జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్

● మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 23 మందికి జరిమానా



**ఒంగోలు,కలంకౌంటర్:** జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినారు. ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ 23 మందిని మంగళవారం ఒంగోలు కోర్టు ముందు హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ. 10,000/- జరిమానా విధించారు. (మొత్తం రూ. 2,30,000/- జరిమానా) మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురైతే తీవ్రముగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రమాదాల నివారణకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో బ్లాక్ స్పాట్స్, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్దల సైన్/జాగ్రత్త బోర్డులు, రేడియం పెయింటింగ్స్/స్టిక్కరింగ్, స్పీడ్ బ్రేకర్స్ లను ఏర్పాటు చేశామని, నో హెల్మెంట్, సీటు బెల్టు ధరించక పోవటం, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ లోడింగ్ డ్రంకన్ డ్రైవింగ్ వలన కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు వివరిస్తూ రోడ్డు భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# బసవతారకం హాస్పిటల్‌లో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు





-హైదరాబాద్,కలంకౌంటర్:





# కందుకూరు మానవత టీం ప్రమాణస్వీకారోత్సవం

**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలో శ్రీ జనార్ధన స్వామి కళ్యాణ మండపం నందు సోమవారం రాత్రి కందుకూరు మానవత టీం మానవత వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో, ప్రకాశం జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీనివాసులు అధ్యక్షతన ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు, శ్రీ కోదండ రామాలయం ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మానవత కందుకూరు టీం చైర్మన్ గా వై శశిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ కే మాలకొండయ్య, కన్వీనర్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ప్రెసిడెంట్ గుర్రం చిన్న అల్లూరయ్య, వైస్ ప్రెసిడెంట్ కోటా కిషోర్‌బాబు, సెక్రెటరీ ఎస్కెగౌస్, జాయింట్ సెక్రెటరీ చిత్తారు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఓరుగంటి శివశంకరరావు, డైరెక్టర్లు దగ్గు మాటి సుబ్బారావు, గాండ్ల హరిప్రసాద్ రావు, గౌర జైపాల్, ద్రోణాదుల అశోక్, గోనుగుంట వేణు, కాకుమాని ప్రవీణ్ కుమార్, కంకణాల వెంకటేశ్వర్లు, ఈసీ మెంబర్లు కే రమేష్, నాగరాజు, పెరుగు ప్రసాద్, ఓలేటి కొండలరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో మానవత నూతన టీం ప్రమాణస్వీకారంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మానవతా ద్వారా మరిన్ని సేవలు అందించాలని టీం సభ్యులను కోరారు. సోమిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మానవతా టీం ద్వారా ఉచిత ఫ్రీజర్లు,



ఉచితంగా శాంతి వాహనాలు, మొక్కలు నాటడం, రక్తదానం, పేద విద్యార్థులకు సాయం అందించడం ఇలాంటి సేవా కార్యక్రమములు ఎన్నో చేస్తున్నామని అన్నారు. పిడికిటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో నిస్వార్థంగా సేవ చేసే వారికి దాతల సాయం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. కందుకూరు పట్టణంలో ఏ సేవా కార్యక్రమం జరిగినా ఆర్యవైశ్యుల సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని అన్నారు. మానవతకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం అల్లూరయ్య, మానవతా సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ

● మహిళలకు ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

**పెడపల్లి,కలంకౌంటర్ :** వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రైతులకు అందజేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెడపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ సీజన్ ద్వారా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం పుట్టపర్తి మండలం పెడపల్లి గ్రామంలో స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం లో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి నెల వివిధ సామాజిక భద్రత పెన్షన్లు ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే పంపిణీ చేయుచున్నామని తెలిపారు, ఉమ్మడి



అనంతపురం జిల్లా రైతుల కష్టాలు చూసి చంద్రబాబు నాయుడు, కృష్ణా జలాలను రాయలసీమకు అందజేసిన మహనీయుడని తెలిపారు, ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులు పండించిన పండ్లు ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయని మంత్రివర్యులు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రిప్ వ్యవసాయం ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాలు ఉన్న ఉచితంగా డ్రిప్ పరికరాలు అందజేయడం జరిగిందని. అలాగే అన్నదాత సుఖీభవ పథకానికి 20 వేల రూపాయలు అంత చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వై వి సుబ్బారావు, సర్పంచ్ మంగ్లీ బాయ్, జడ్పిటిసి మెంబర్ జి లక్ష్మీనరసమ్మ, ఆర్డీవో సువర్ణ సామకోటి ఆదినారాయణ, సోమశేఖర, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో భిన్న వాతావరణ పరిస్థితులు..

**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు వాతావరణంలో భిన్న పరిస్థితులు నెలకొంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఒకవైపు కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే సూచనలున్నాయని ఆయన వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్రోణి ప్రభావం కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయంలో గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు విద్యుత్ స్తంభాలు, చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, అలాగే పెద్ద హోర్డింగ్‌ల వద్ద నిలబడరాదని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మండల పరిధిలోని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ అన్నారు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన పంచాయతీ పరిధిలోని కిశోరి వికాసం బాల్యవివాహాల పై అవగాహన కలిగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సు నుండి పిల్లలను క్రమశిక్షణలో పెంచాలని వారికి చదువు విషయంలో శ్రద్ధ వహించి,పిల్లలను బాధ్యతగా ఉండేలా చిన్న వయస్సు నుండి నేర్చుకోవాలని కోరారు. పంచాయతీ సెక్రెటరీ బి.అనిత మాట్లాడుతూ చిన్న వయస్సు నుండి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి మనకు ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని బాల్య వివాహాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించకూడదని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ నవ్య, ఏఎన్ఎం సుగుణ, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్ ,పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థి షోయబ్‌ను అభినందించిన ఆర్యవైశ్యులు

● వెండి చిత్రపటం, వెండి పెన్ను, వెండి చైను బహుకరణ.. ఘనంగా సన్మానం





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలో సోమవారం దొరికిన 7 లక్షల రూపాయలు బంగారు ఆభరణాలను నిజాయితీగా పోలీసులకు అప్పగించిన షోయబ్ ను కందుకూరు ఆర్యవైశ్యులు అభినందించి ఘనంగా సన్మానించారు. మంగళవారం ఉదయం కందుకూరు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో సత్యసాయి జువెలర్స్ యజమాని కాకుమాని ప్రవీణ్ కుమార్ షోయాబ్ ఇంటికి వెళ్ళి బాలుడి కుటుంబం, స్ధానికుల సమక్షంలో వెండి చిత్రపటం, వెండి చైను, వెండి పెన్ను, నోట్ పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చిన్నతనంలోనే నిజాయితీగా తనకు దొరికిన ఏడు లక్షల రూపాయలు బంగారు ఆభరణాలు పోలీసులకు అప్పగించడం అభినందించదగ్గ విషయమని అన్నారు.వకులాలకు మతాలకు అతీతంగా ఆర్యవైశ్యులందరూ షోయాబ్ ను అభినందిస్తున్నామని తెలిపారు. ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవడం షోయాబ్ ను చూసి ప్రతి ఒక్కరూ ఇలాగే నిజాయితీగా ఉండాలని అన్నారు. నేటి రోజుల్లో చిన్న వస్తువు దొరికితేనే ఇంట్లో దాచుకుంటారు అటువంటిది 7 లక్షల రూపాయల బంగారాన్ని నిజాయితీగా పోలీసులకు అప్పగించిన షోయాబ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు కోటా కిషోర్, డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, గుర్రం చిన్న అల్లూరయ్య (Gca), ముస్లిం నాయకులు షేక్ రఫీ, ఖలీల్, ఫిరోజ్, షోయబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బద్రిరాజు ప్రీతంకి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ప్రతిభా పురస్కారం



**కందుకూరు,కలంకౌంటర్:** నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణానికి చెందిన భద్రిరాజు వెంకట మణి ప్రీతమ్ కు ఈ సంవత్సరం విడుదల చేసిన ఎంసెట్ ఫలితాల్లో స్టేట్ 10వ ర్యాంకు, జేఈఈ మెయిన్స్ లో 129, జేఈఈ అడ్వాన్స్ లో 234 సాధించాడు. మంగళవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు వారి ప్రతిభను గుర్తించి ఘనంగా సన్మానించి శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. ప్రీతమ్ తల్లి తండ్రులు ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు. భద్రిరాజు నారాయణ మూర్తి గణితం, రజని భౌతిక శాస్త్రం లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మెన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, కాకుమాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బద్రిరాజు ప్రీతం చిన్నప్పుడు నుంచి చదువు పట్ల శ్రద్ధ చూపుతూ క్రమశిక్షణతో జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ పరీక్షలతో పాటు ఎంసెట్లో స్టేట్ 10వ ర్యాంకు సాధించినందుకు శ్రీరాం సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులందరూ ఘనంగా సన్మానించి ప్రతిభా పురస్కారం అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తన తల్లిదండ్రులకు, కందుకూరుకు మంచి పేరు తీసుకుని వచ్చిన ప్రీతం ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ప్రీతంకు కాకుమాను ప్రవీణ్ వెండి పెన్ను ను అందజేశారు. పురస్కారం అందజేసిన కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా రత్న డాక్టర్ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి & స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్), గుర్రం చిన్న అల్లూరయ్య, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# కందుకూరులో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

● భారీగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి అభిమానులు





**కందుకూరు, కలంకౌంటర్ :** తెలుగు సినీ రంగంలో దిగ్గజ నటుడు, హిందూపురం శాసనసభ్యుడు, మరియు పద్మభూషణ్ పురస్కార గ్రహీత నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా కందుకూరులో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, అభిమానులు వివిధ సేవా కార్యక్రమాలను అత్యంత ఉత్సాహంతో నిర్వహించారు. పట్టణంలోని వెంకటనారాయణ బజార్‌లో ఉన్న అన్నా క్యాంటీన్ లో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా, అన్నా క్యాంటీన్‌లో ఉదయం, మధ్యాహ్నం,రాత్రి మూడు పూటలా పేద ప్రజలకు ఉచిత భోజనం అందించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అభిమానులు టీడీపీ కార్యకర్తలు బాలకృష్ణ సినిమా, రాజకీయ, సామాజిక సేవా కృషిని కొనియాడారు.. బాలకృష్ణ కేవలం సినిమా రంగంలోనే కాక, బసవతారకం ఇండో–అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా అనేక మంది పేద రోగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ సమాజ సేవలో అసమానమైన కృషి చేస్తున్నారు. ఆయన జీవితం మాకు స్ఫూర్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్ చిలకపాటి మధుబాబు, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, మంగపాటి శ్రీనివాసరావు, పసుపులేటి రమణయ్య, కొత్తూరు వెంకట సుధాకర్, సవిడిబోయిన వెంకటకృష్ణ బాలకృష్ణ అభిమానులు కాకుమాని మాల్యాద్రి పిరతల బాలాజీ, వేముల లక్ష్మణ్, పచ్చవ నవీన్, అంజి, చేకూరి వీరాస్వామి కాకుమాని పేరయ్య, కోకిల ఖాదర్ బాషా, మధిర మధు, యర్రా ముసలయ్య, మమ్ముషా, శేఖర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# సైబరు నేరాలను ఛేధించేందుకు దర్యాప్తు వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు ఎస్పీ పి. సౌమ్యలత





**విజయనగరం,కలంకౌంటర్ :** జిల్లాలోని వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదై, దర్యాప్తులో ఉన్న సైబరు కేసులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ – సైబరు నేరాలను ఛేధించేందుకు దర్యాప్తును వేగవంతం చేయాలని, కేసుల మిస్టరీని ఛేధించి, బాధితులకు న్యాయం చేయాలన్నారు. సైబరు నేరాలను ఛేధించేందుకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని దర్యాప్తు అధికారులు మెరుగుపర్చుకోవాలన్నారు. సైబరు నేరాల్లో బాధితులు ఏ తరహాలో మోసపోయింది, ఆయా కేసుల్లో ఇప్పటి వరకు సంబంధిత దర్యాప్తు అధికారులు చేపట్టిన దర్యాప్తు, తీసుకున్న చర్యలను అధికారులను అడిగి అదనపు ఎస్పీ తెలుసుకున్నారు. సైబరు నేరాలు జరిగిన వెంటనే బాధితులు స్పందించి, సకాలంలో 1930కు ఫిర్యాదు చేసే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సైబరు మోసానికి గురైన తరువాత బాధితుల నగదు ఎవరి బ్యాంకు ఖాతాలకు బదిలీ జరిగింది, ఎక్కడ, ఎవరు ఆయా నగదును విత్ డ్రా చేసింది అన్న వివరాలను సాధ్యమైనంత వేగంగా రాబట్టాలన్నారు. అనంతరం, ఆయా బ్యాంకు ఖాతాల నుండి నిందితులు నగదును విత్ డ్రా చేయకుండా నగదును ఫ్రీజ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ఫ్రీజ్ అయిన నగదు కోర్టు అనుమతితో బాధితుల బ్యాంకు ఖాతాకు జమయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సైబరు మోసాలను నియంత్రించేందుకు గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులు,ఈ–మెయిల్స్, క్యూ ఆర్ కోడ్లను క్లిక్ చేయవద్దని, మోసగాళ్ల ప్రలోభాలకు లొంగవద్దని, ఒటిపి లను ఎవరికి షేర్ చేయకుండా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నేరాలకు పాల్పడిన సైబరు మోసగాళ్ళను సాంకేతికత ఆధారంగా గుర్తించి, వారిని త్వరితగతిన అరెస్టు చేయాలన్నారు. సైబరు మోసాలకు గురైన వారు సకాలంలో https://cyber-crime.gov.in/లేదా 1930ఫిర్యాదు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సిఐలు బి.సుధాకరరావు, బి.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, బి.లక్ష్మణరావు, శంకరరావు, ఎల్.అప్పలనాయుడు, కే.నారాయణరావు, జి.రామకృష్ణ, కే.దుర్గా ప్రసాద్, షణ్ముఖరావు, ఎ.అశోక్ కుమార్, వి.నారాయణమూర్తి, ఎస్ఐలు నజీమా బేగం, రమేష్ కుమార్, షేక్ శంకర్, కే.కిరణ్ కుమార్ నాయుడు , పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో శ్రమ జీవులు మమేకం

● ప్రతీఒక్కరికీ ఆరోగ్యం-యోగాంధ్ర లక్ష్యం ● జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్












**ఎస్.కోట (విజయనగరం),కలంకౌంటర్ :** పలుగు, పార పట్టుకొని మట్టిని తవ్వే ఆ శ్రమ జీవుల చేతులు యోగా కోసం పైకి లేచాయి. నిత్యం భూమిని నమ్ముకొని కాయకష్టం చేసే ఆ దేహాలు నేలపై కూర్చొని యోగాసనాలతో చైతన్యవంతమయ్యాయి. వారి ఉఛ్వాస నిశ్వాసాలు ఓంకార నాదంతో ప్రతిధ్వనించాయి. ఓవైపు చిరుజల్లులు కురుస్తున్నా..మొక్కవోని దీక్షతో వారంతా యోగా ప్రదర్శనను దిగ్విజయంగా పూర్తి చేశారు. వేలాదిమంది ఉపాధిహామీ వేతనదారులు యోగాంధ్ర కార్యక్రమానికి హాజరై, కొద్దిరోజుల్లోనే తాము నేర్చుకున్న యోగవిద్యను ప్రదర్శించారు. జిల్లా యంత్రాంగం గ్రామగ్రామానా క్షేత్రస్థాయిలో ఇచ్చిన శిక్షణ అద్భుత ఫలితాన్నిచ్చింది. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం వేతనదారులతో జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగాంధ్ర కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యింది. సుమారు 5 వేల మందికి పైగా వేతనదారులు ఎస్.కోట మండలం చినఖండేపల్లి గ్రామ పరిధిలోని సాయి దివ్యామృతం ఆశ్రమంలో మంగళవారం ఉదయం యోగా ప్రదర్శన నిర్వహించారు. చిరుజల్లులు కురిసినప్పటికీ, క్రమశిక్షణతో ప్రదర్శనను నిరాటంకంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ప్రతీఒక్కరికీ ఆరోగ్యాన్ని అందించాలన్న గొప్ప ఆశయంతో మన ముఖ్యమంత్రి యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాధించడమే ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. మే 21న ప్రారంభించిన ఈ కార్యక్రమం జూన్ 21తో ముగుస్తుందని చెప్పారు. దీనిలో భాగంగా గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో శిక్షణ, యోగా ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. పర్యాటక ప్రదేశాలు, పుణ్య క్షేత్రాల్లో కూడా యోగా ప్రదర్శనలను నిర్వహించడం ద్వారా విస్తృత ప్రచారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. యోగాతో చక్కని ఆరోగ్యాన్ని సాధించవచ్చునని సూచించారు. యోగాభ్యాసాలు నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ, ప్రస్తుత మన నిత్య జీవితంలో ప్రతీఒక్కరూ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటినుంచి ఉపశమనం పొందేందుకు, శారీక, మానసిక ఆరోగ్యాన్ని సాధించేందుకు యోగా దోహదపడుతుందని చెప్పారు. మన ఆరోగ్యం, దైనందిన జీవితం బాగుండాలని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ నెల 21న విశాఖపట్నంలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని, ముఖ్యమంత్రి హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ, శారీక మానసిక ఆరోగ్యాన్ని మెరుగ్గా ఉంచేందుకు యోగా దోహదపడుతుందని అన్నారు. కొద్దిరోజులపాటు చేసి వదిలేయకుండా, యోగాను నిత్యం సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్, ఎంపిపి ఎస్.సోమేశ్వర్రావు, వైస్ ఎంపిపి, టూరిజం డైరెక్టర్ సుబ్బలక్ష్మి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ విశ్రాంత వైస్ ఛాన్సలర్ ముత్యాలనాయుడు, సాయి దివ్యామృతం ఆశ్రమ బాబా సాయి, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, డ్వామా పిడి ఎస్.శారదాదేవి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవ నరాణి, జిల్లా టూరిజం అధికారి కుమారస్వామి, ఆయుష్ అధికారి డాక్టర్ ఆనందరావు, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, గృహనిర్మాణ శాఖాధికారి మురళీమోహన్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ ఎన్.వెంకటేష్, పలువురు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హెూంగార్డు కుటుంబానికి 'చేయూత' అందజేత - జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం,కలంకౌంటర్ :** విజయనగరం జిల్లా పోలీసుశాఖలో హెూంగార్డుగా పని చేసి, ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన హెూంగార్డు బి.వి.రమణమూర్తికి 'చేయూత"ను అందించేందుకు హెూంగార్డు సిబ్బంది ప్రోగు చేసిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు రూ. 3,23,050/- ల చెక్ ను జిల్లాఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా అనారోగ్యంతో మరణించిన లేదా ఉద్యోగ విరమణ చేసిన హెూంగార్డు కుటుంబాలను ఆర్ధికంగా ఆదుకొనేందుకు హెూంగార్డ్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఒక్కరోజు డ్యూటీ అలవెన్సు మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత" గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ఐ ఆర్.రమేష్‌కుమార్, ఆఫీసు సూపరింటెండెంట్ టి.రామకృష్ణ , పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ జి టి మ్యానువల్ కౌన్సిలింగ్ లో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్సీ శ్రీకాంత్



**కందుకూరు,కలంకౌంటర్ :** సెకండ్ గ్రేడ్ టీచర్ల కౌన్సిలింగ్ లో ఈసారి వెబ్ కౌన్సిలింగ్ కాకుండా మాన్యువల్ కౌన్సిలింగ్ కొరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో చర్చించి పట్టుబట్టి నారా లోకేష్‌ను ఒప్పించడంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ,కుడా చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కీలక పాత్ర పోషించి సఫలీకృతుడయ్యాడు. ఈసారి రాష్ట్రవ్యాప్తంగా సెకండ్ గ్రేడ్ టీచర్లు మాన్యువల్ కౌన్సిలింగ్ కోరుకున్నారు. టీచర్ల కోరిక మేరకు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్సీలతో చర్చలు జరిపారు. ఈ చర్చల్లో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక చొరవ చూపి ఎస్ జి టి ల మనోభావాలకు అనుగుణంగా మాన్యువల్ కౌన్సిలింగ్ కు మంత్రి నారా లోకేష్ ను ఒప్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాలు మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపారు.

# చందోలు ఆలయములకు ఈవోగా ఘంటసాల నియామకం



**చందోలు (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో గల ప్రముఖ దేవాలయాలకు కార్యనిర్వహణాధికారిగా ఘంటసాల నరసింహమూర్తిని రెగ్యులర్ బాధ్యతలు ఉండు విధంగా దేవాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు ఇంతవరకు అదనపు బాధ్యతలుగా ఉన్న ఘంటసాల కు ఇప్పుడు రెగ్యులర్ గా నియామకం జరిగింది. పెద్దవరం గ్రూపు దేవస్థానములలో జూనియర్ సహాయకులుగా పనిచేయుచున్న నాగుల శ్రీనివాసరావును బదిలీపై చందోలు దేవాలయములకు బదిలీ నియామకపు ఉత్తర్వులను ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ కె..బి శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేసారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉప్పల శ్రీనివాస్ గుప్త



**హైదరాబాద్,కలంకౌంటర్ :** టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఉప్పల శ్రీనివాస్ గుప్త ని నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రకటన జారీ చేసింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కి, అగ్ర నాయకులు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ , తెలంగాణ ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర అధ్యక్షులు మ హేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి అని ఆర్య వైశ్య బిడ్డగా నాకు అవకాశం కల్పించారు అని ఉత్సాహం నింపారు అని తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు మరియు నాయకులను కలుపుకుంటూపోతాను అని ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.

# ఘనంగా పద్మభూషణ్ బాలయ్య జన్మదిన వేడుకలు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా ఎన్ బి కే సేవా సమితి ఆధ్వర్యంలో పేదలకు భోజనాలు అందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న . సిరి ఎస్టేట్స్ అధినేత వేమూరి బాలరత్నం ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా,మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తో భేటీ అయిన ఏపీ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ



**అమరావతి,కలంకౌంటర్ :** లక్నోలోని కాళిదాస్ మార్గ్ లో ఉన్న యూపీ సీఎం నివాసంలో జరిగిన భేటీ ఘన వ్యర్థాల ప్లాంట్ల అధ్యయనం కోసం లక్నో పర్యటనకు వెళ్లిన మంత్రి నారాయణ బృందం క్షేత్రస్థాయి పర్యటన తర్వాత యూపీ సీఎం,అధికారులతో మంత్రి నారాయణ,ఏపీ అధికారుల భేటీ ఉత్తర ప్రదేశ్ లో ఘన వ్యర్థాల నిర్వహణ ను వివరించిన అధికారులు ఏపీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కొరకు ఉపయోగిస్తున్న పద్ధతులను సీఎం యోగి ఆదిత్యనాథ్ కు వివరించిన మంత్రి నారాయణ,అధికారులు ఏపీలో అనుసరిస్తున్న పద్ధతులను పరిశీలించేందుకు రావాలని యూపీ అధికారులను ఆహ్వానించిన మంత్రి నారాయణ సీఎం చంద్రబాబు మంచి విజన్ ఉన్న నాయకుడని కొనియాడిన యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విజన్ ను కొనియాడారు.

# సర్టిఫికేట్స్ ప్రదానోత్సవం

## మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక అయిదు రోడ్లు సెంటర్ లో అవోపా ఆద్వర్యంలో జరుగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి ఐ టి ఐ కాలేజ్ సెక్రటరీ కొత్తగుండు రమేష్ ఆర్థిక సహకారం అందించారు.

## మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు సరఫరా



**అవనిగడ్డ,కలంకౌంటర్ :** కోడూరు మండలం చింతకోళ్ల, నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలలో మంచినీటిని సరఫరా చేస్తున్న శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ . మంగళవారం తీర గ్రామాల దాహం తీర్చేందుకు నలభై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా కోడూరు మండలం చింతకోళ్ల , నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామాలకు త్రాగునీరు అందచేశారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, తన తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు మండలి ఫౌండేషన్ జ్ఞాపకార్ధం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండలి ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు














**మచిలీపట్నం,కలంకౌంటర్ :** సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ తరగతులు (కంప్యూటర్, డాన్స్, కరాటే) లలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మిరియాల కన్వెన్షన్ నందు సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. అతిరథ మహారథులు హాజరైన ఈ వేడుకలలో విద్యార్థుల డాన్స్ లు అట పాటలతో కన్నుల పండుగగా జరిగింది. కరాటే , డాన్స్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు అత్యత్భుతంగా తమ కళాలను ప్రదర్శించారు . గౌరవ అధితులు గా డి ఆర్ వో చంద్రశేఖర్ డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ , సీనియర్ నాయకులు కొనకళ్ల బుల్లయ్య , మాజీ గ్రంథాలయం చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ , సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ,జనసేన సీనియర్ నాయకులు మాదివాడ రాము, మేఘన మెడికల్ అధినేత కొండిశెట్టి విశ్వనాథం , బత్తిన దాసు , కాళి బేకరీ అధినేత పళనియప్ప కోటి గారు, మణి బాబు లి, తదితరులు పాల్గొన్నారు 40 రోజుల పాటు జరిగిన సమ్మర్ క్యాంపు నిమిత్తం సహాయ సహకారాలు అందించిన మిరియాల కన్వెన్షన్, మేఘన మెడికల్స్, జయలక్ష్మి బాయిల్ రైస్ మిల్, రిటైర్డ్ డి వై ఈ ఓ మట్టా రాధ కృష్ణ మూర్తి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మామిడి ప్రసాద్,మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ, విద్యా విభాగం చైర్మన్ మట్టా రాధాకృష్ణ మూర్తి, అల్లాడ శ్యామల, బడుగు ఉమా,సుధాబత్తుల లక్ష్మి, బట్ట జయలక్ష్మి, తుమ్మల వర ప్రసాద్,ఖాజా, తూము రవీంద్ర కాశీ విశ్వనాథ్, సప్పరపు రాజు తదితరులు పాల్గొన్నారు.












Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com